క్లుప్తంగా

భూహక్కు భూరక్షపై అవగాహన



మాట్లాడుతున్న తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి

దొరవారిసత్రం: ఆడపముడి గ్రామంలో శనివారం స్థానిక రెవెన్యూ అధికారులు జగనన్న భూహక్కు భూరక్ష పథకంపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. భూరీసర్వే ప్రత్యేక అధికారి భాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి సాదాబైనామా భూముల గురించి రైతులకు వివరించారు. సమావేశం సమాచారం తెలియకపోవడంతో హాజరుకాలేకపోయామని పలువురు రైతులు వాపోయారు. సర్వేయర్ రామరావు, ఆర్‌ఐ స్వర్ణలత, వీఆర్వో మధు, పంచాయతీ కార్యదర్శి ఖాదర్‌మస్తాన్, నేత పురుషోత్తం పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి



పర్యవేక్షిస్తున్న ఎంపీడీఓ సురేష్

పెళ్లకూరు: మండలంలో పారిశుధ్య పనులు చేసేలా చర్యలు చేపట్టినట్లు ఎంపీడీఓ సురేష్ బాబు అన్నారు. శనివారం పెళ్లకూరులో ఆయన క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. నివాసాల మధ్య చెత్త చెదారాలు, మురుగునీరు ఉండడాన్ని గుర్తించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. దోమల వ్యాప్తిని అరికట్టేలా ఫాగింగ్ చేయాలన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కమాండెంట్

వెంకటగిరిరూరల్: మండలంలోని వల్లివేడు సమీపంలో ఉన్న 9వ బెటాలియన్‌లో కమాండెంట్ పి.ప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం 2023 సంవత్సరం పోలీస్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. డిప్యూటీ కమాండెంట్ అరుణ్‌బోస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, గంగరాజు, సీహెచ్ శ్రీనివాసులరెడ్డి, గోవిందరాజులు, దుర్వాసులు, భాస్కర్, రిజర్వ్ ఎస్‌ఐ పురుషోత్తం, శ్రీనివాసులు, బోస్, లక్ష్మీపతి, ఏఓ చంద్రమౌళి, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు జి.శ్రీనివాసులు, తులసిదాస్, విజయకుమార్ పాల్గొన్నారు.

30 రోజుల్లో వ్యవసాయ విద్యుత్ సర్వీసులు

నాయుడుపేటటౌన్: గతంలో ఎన్నడులేని విధంగా 30 రోజుల వ్యవధిలోనే రైతులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేస్తున్నామని ఏపీఎస్‌పీడీసీఎల్ ఈఈ కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. నాయుడుపేట ఈఈ కార్యాలయంలో శనివారం చివరి రోజు విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విశాఖపట్నం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈఈ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలకు సంబంధించి మూడు రోజులు పాటు ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు వెల్లడించారు. డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

కండలేరులో 50.940 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం 50.940 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 1,460 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 50, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 60, లోలెవల్ స్లూయిజ్‌కు 30, హైలెవల్ స్లూయిజ్‌కు 50 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

జిల్లాలో 54 ఫిష్ ఆంధ్రా ఔట్‌లెట్లు



మాట్లాడుతున్న చాంద్‌బాషా

చిల్లకూరు: జిల్లా వ్యాప్తంగా నూతనంగా 54 ఫిష్ ఆంధ్రా ఔట్‌లెట్లు ఏర్పాటు చేయనున్నట్లు తిరుపతి జిల్లా మత్స్యశాఖాధికారి చాంద్‌బాషా తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని వ్యవసాయ, పశువైద్య, మత్స్యశాఖ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఫిష్ ఆంధ్రా ఫిట్ ఆంధ్రా అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి తాజా చేపలు, రొయ్యలు, పీతలు, అందించేలా చర్యలు చేపట్టిందన్నారు.ఇందులోభాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో కూడా మత్స్యసంపద నిత్యం అందుబాటులో ఉండేలా ఔట్‌లెట్‌లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విష్ణు చిరంజీవి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

నాయుడుపేటటౌన్: అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నాయుడుపేట భూపయ్య కాలనీ సచివాలయం పరిధిలో 6వ వార్డులో శనివారం సాయంత్రం జరిగింది. వార్డు పరిధిలోని శ్రీరామ్‌నగర్లో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. వార్డు పరిధిలో పలువురు వివిధ సమస్యలను ఎమ్మెల్యేకు దృష్టికి తీసుకురావడంతో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు. ప్రతి కూడలిలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం లభించింది. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ కటకం దీపిక, ఏఎంసీ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి, కౌన్సిలర్లు డి. లక్ష్మీనారాయణ రెడ్డి, నాగార్జున, షేక్ షబ్బీర్, సరిత, జరీనా, నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, రాజారెడ్డి, మాధవరెడ్డి, మల్లికార్జున రెడ్డి, జయరామయ్య, సిద్దయ్య, చంద్రారెడ్డి, రవి, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, రహ్మతుల్లా పాల్గొన్నారు.

గడప గడప సమస్యలను పరిష్కరిస్తాం

దొరవారిసత్రం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. శనివారం ఆర్మేడుకండ్రిగ, తిమ్మనాయుడుకండ్రిగ, వడ్డిపాళెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలు ఉంటే వలంటీర్, అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఆర్మేనికండ్రిగ గ్రామంలో సీసీ రోడ్లకు తన నిధుల నుంచి రూ.5లక్షలు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. తిమ్మనాయుడుకండ్రిగ గ్రామానికి వెళ్లే రోడ్డు మరమ్మతులు గురించి గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టర్‌తో మాట్లాడి పది రోజుల్లో నిధులు మంజూరు చేయిస్తానని హామీఇచ్చారు. చెంగాళమ్మ ట్రస్ట్ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులురెడ్డి, నేతలు బట్టా వెంకటరమణయ్య, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గోపిరెడ్డి, మునస్వామినాయుడు, జలంధర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, బాబు, ఎంపీడీఓ సింగయ్య, తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



వడ్డిపాళెం గ్రామంలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ఫ్లైఓవర్ పనుల ప్రారంభానికి కృషి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

- ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ రాతపూర్వకంగా హామీ ఇచ్చారని, ఈ మేరకు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. ఇటీవల ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ మాధవీలత గూడూరుకు వచ్చి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. కానీ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకుండా జాప్యం చేస్తూ వచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు మూడు రోజులుగా కార్యాలయంలోనే ఉంటూ, సీఈ మాధవీలత, డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ వేణుగోపాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయభాస్కర్‌రావు, డీఈఈ కిరణ్‌ల సమక్షంలో కాంట్రాక్టర్‌ను పిలిపించారు. వారి సమస్యలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కాంట్రాక్టర్ సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో కాంట్రాక్టర్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేసేందుకు సమ్మతించారు. వారంలో పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ పత్రం రాసి ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

అధికారుల భాగస్వామ్యంతో లక్ష్యం పూర్తి



సమీక్షలో మాట్లాడుతున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్

చిల్లకూరు: రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి క్షేత్రస్థాయిలో కొంత ఆసరా ఇస్తే అనుకున్న లక్ష్యాలను త్వరగా పూర్తి చేయవచ్చని గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం రెవెన్యూ, మండలపరిషత్, హౌసింగ్ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ చిల్లకూరు మండలంలో 519 మంది పక్కా ఇల్లు నిర్మించుకునేలా ఇంటి పట్టాలు ఇవ్వడంతోపాటు ఆయా లబ్ధిదారులకు ఇల్లు కట్టించేలా చర్యలు చేపట్టారని తెలిపారు. అయితే పలు గ్రామాల్లో లేఔట్‌ల వద్ద మౌలికవసతులు లేవని లబ్ధిదారులు ఒక్క ఇల్లు కూడా కట్టలేదన్నారు. దీనికి కారణం క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించక పోవడమేనని తెలిపారు. ఇందుకు ప్రతిశాఖాధికారి లేఔట్లలో భాగస్వామ్యం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుడు ఉగాదికి గృహ ప్రవేశాలు చేసేలా గృహాల నిర్మాణాలను వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హౌసింగ్ డీఈ చలమయ్య, తహసీల్దార్, స్వర్ణ, ఎంపీడీఓ విష్ణుచిరంజీవి పాల్గొన్నారు.

ఉగాదికి గృహప్రవేశాలు జరిగేలా చర్యలు

వెంకటగిరి: పట్టణంలోని జగనన్న లేఔట్‌లో ఉగాది నాటికి 1000 గృహప్రవేశాలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం హౌసింగ్, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న జడ్జి సుల్తానా బేగం

గూడూరు : ఫిబ్రవరి 11న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దామని 7వ అదనపు జిల్లా జడ్జి షమ్మీమపర్వీన్ సుల్తానా బేగం పేర్కొన్నారు. రెండవ పట్టణంలోని కోర్టు హాల్లో శనివారం ఆమె డివిజన్‌లోని పోలీసు అధికారులతో సమావేశం అయ్యారు. ఆమె మాట్లాడుతూ కేసులను రాజీ చేసేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రాజీ కేసులు రాజీ చేసేందుకు ఎస్‌ఐలు అవగాహన కల్పించాలని తెలిపారు. రాజీతో కక్షిదారులు ఎంతో ప్రశాంతమైన జీవనాన్ని గడుపుతారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు అశోక్‌కుమార్, లోకనాథం పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేల విరాళం



విరాళాన్ని అందజేస్తున్న దాత కుటుంబసభ్యులు

సూళ్లూరుపేట: స్థానిక చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి ఆలయం నిత్యాన్నదాన పథకానికి నెల్లూరుకు చెందిన రోటరీ మాజీ గవర్నర్ దొడ్ల భరత్‌కుమార్‌రెడ్డి- దొడ్ల అనురాధ దంపతులు రూ.50 వేల విరాళాన్ని ఈఓ. అళ్ల శ్రీనివాసులురెడ్డికి శనివారం అందజేశారు. పాలకమండలి సభ్యులు దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షకు పటిష్ట బందోబస్తు

- డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి



మాట్లాడుతున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

గూడూరు: పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక 1వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం జరిగే పోలీస్ పరీక్షల బందోబస్తుపై సీఐలు, ఎస్‌ఐలతో సమావేశం నిర్వహించారు. ఈమేరకు ఆయన వారికి పలు సూచనలు, సలహాలను అందజేశారు. డీఎస్పీ మాట్లాడుతూ పట్టణ, రూరల్ పరిధిలోని 7 కేంద్రాల్లో ఈనెల 22వ తేదీ ఆదివారం పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్‌ల నుంచి, పరీక్ష కేంద్రాల వరకు ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోరన్నారు. పరీక్ష కేంద్రానికి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురాకూడదని పేర్కొన్నారు. సీఐలు హజరత్‌బాబు, వెంకటేశ్వరరావు, దశరథరామారావు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి



చెన్నూరు వద్ద పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు

గూడూరురూరల్: పంట వేసిన ప్రతి రైతు తమ పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలని తిరుపతి జిల్లా వ్యవసాయాధికారి ఎస్.ప్రసాద్‌రావు సూచించారు. చెన్నూరు రైతు భరోసా కేంద్రం పరిధిలో గ్రామంలో నిర్వహించిన ఈ-క్రాప్ నమోదు కార్యక్రమాన్ని శనివారం స్వయంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎక్కడా అవకతవకలు లేకుండా వ్యవసాయశాఖ పకడ్బందీగా ఈ-క్రాప్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ-క్రాప్ నమోదు వల్ల రైతులకు పథకాలు అందుతాయని అన్నారు. గూడూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు బి.గోపీనాయక్, టెక్నికల్ ఏఓ చెంచురెడ్డి, వీఏఏలు కె.శ్రీవిద్య, ఎస్.నాగమణి, కె.శివ పాల్గొన్నారు.

సాదాబైనామాతో సమస్యల పరిష్కారం



గ్రామసభలో దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

చిల్లకూరు: సాదా బైనామా గ్రామసభలతో సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ప్రసాద్ తెలిపారు. ఉడతావారిపాళ్లెపల్లిలో శనివారం రెవెన్యూ శాఖా ఆధ్వర్యంలో నిర్వహించిన సాదా బైనామా గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తరతరాలుగా కొంత మంది వద్ద అగ్రిమెంట్లపై భూములు రాయించుకుని ఉంటారని అయితే వాటిపై ఎలాంటి హక్కులు లేకుండా సాగు మాత్రమే చేసుకునే వీలుంటుందని అన్నారు. అలాంటి భూములను ఎవరైతే కొనుగోలు చేసి ఉంటారో అలాంటి వారిపై వాటి హక్కులు కల్పించేలా ప్రభుత్వం ఈ సాదాబైనామా కార్యక్రమం తీసుకొచ్చిందన్నారు. దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తహసీల్దార్ స్వర్ణ, డీటీ శ్రీనివాస్, సర్వేయర్ మల్లికార్జున్, ఏఓ గూడూరు భవాని, జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, సర్పంచ్ త్రివిక్రమ్ భూపతి, వీఆర్‌ఓలు ఉదయ్, సునీత, నేతలు భాస్కర్, వ్యవసాయ సహాయకులు వేదాద్రి, పంచాయతీ కార్యదర్శి నాగూరయ్య పాల్గొన్నారు.

భూరీసర్వేతో శాశ్వత పరిష్కారం



గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

పెళ్లకూరు: భూరీసర్వేతో భూసమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి రూపేంద్రరెడ్డి అన్నారు. శనివారం తాళ్వాయిపాడు గ్రామంలో జరిగిన సాదా బైనామా గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల చేపట్టిన భూరీసర్వేకు సంబంధించి గ్రామంలో 24మంది రైతులు దరఖాస్తు చేసుకోగా వాటిలో నాలుగు దరఖాస్తులు సరైన పత్రాలు లేకపోవడంతో తొలగించడం జరిగిందన్నారు. భూములకు సంబంధించిన రైతులు తమ వద్ద ఉన్న సరైన ధ్రువ పత్రాలను స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అందించి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతరం వివిధ భూములకు సంబంధించిన అగ్రిమెంట్ రికార్డులను ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. సర్పంచ్ కుమారి కల్పన, ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ సురేష్‌బాబు, వీఆర్వో వంశీ, వీఆర్‌ఏలు పుట్టమ్మ, కృష్ణ పాల్గొన్నారు.

జగనన్న సైనికుల్లా పనిచేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న తంబిరెడ్డి

నాయుడుపేటటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ జగనన్న సైనికుల్లా కలిసికట్టుగా పని చేస్తామని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి సూచించారు. పట్టణంలోని శ్రీశక్తి భవన్‌లో శనివారం సాయంత్రం మండల పరిధిలోని సచివాలయాలకు సంబంధించి నూతనంగా ఎంపికైన 13 రూరల్ సచివాలయ కన్వీనర్‌లతో సమావేశం నిర్వహించారు. రూరల్ కన్వీనర్ కిషోర్ యాదవ్, ఎంపీపీ ధనలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, నేతలు రాజారెడ్డి, భవానిరెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణవేణి, సుధాకర్ రెడ్డి, ఏ శ్రీనివాసులు, రమణయ్య రవీంద్ర పాల్గొన్నారు.

మోటార్ వాహనాల చట్టాన్ని తెలుసుకోవాలి



మాట్లాడుతున్న ఆజాద్ జాకీర్

సూళ్లూరుపేట: దేశంలోని ప్రతి పౌరుడు మోటార్ వాహనాల చట్టం, ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుని వాటిని పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని గూడూరు ప్రాంతీయ రవాణాశాఖాధికారి ఎస్‌కే ఆజాద్ జాకీర్ పేర్కొన్నారు. పట్టణంలోని గోకులకృష్ణా ఫార్మసీ కళాశాలలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఏపీ రోడ్డు రవాణాశాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు, డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పవన్‌కుమార్, సూళ్లూరుపేట రవాణాశాఖాధికారి అనిల్‌కుమార్, ఆర్టీసీ డీఎం మల్లికార్జున్ పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే గ్రామసభలు



గ్రామసభలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

వెంకటగిరిరూరల్: గ్రామాల్లో నెలకొన్న భూసమస్యల పరిష్కార దిశగా గ్రామాల్లో సాదాబైనామా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మొక్కలపాడు గ్రామంలో శనివారం సాదాబైనామా భూముల గ్రామసభలు నిర్వహించారు. ఆర్డీఓ. కిరణ్‌కుమార్ తహసీల్దార్ శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం



అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్న పీడీ

గూడూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని ఐసీడీఎస్ పీడీ జయలక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని నరసింగరావుపేట, జనిగిసాహెబ్ పేటలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె శనివారం తనిఖీ చేశారు. కేంద్రాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కార్యకర్తలకు, ఆయాలకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం అందజేయడంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మతసామరస్యానికి అలుపెరగని కృషి



మాట్లాడుతున్న వక్తలు

గూడూరు: దేశంలో మతసామరస్యం కోసం తమ సంస్థ అలుపెరగని కృషి చేస్తోందని జైభారత్ జాతీయ కార్యదర్శి లోకనాథం పేర్కొన్నారు. స్థానిక డాక్టర్ సీఆర్‌రెడ్డి ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ భవన్‌లో శనివారం జైభారత్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2003లో దేశంలో మతసామరస్యం కోసం తమ సంస్థ ఎంతో కృషి చేసిందని, దేశంలో బీజేపీ మతాన్ని ఓటు బ్యాంకుగా మార్చుకుని అధికారంలోకి వచ్చిందన్నారు. వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మగ్దూం మోహిద్దీన్, అన్వర్‌బాషా, నాశిన భాస్కర్‌గౌడ్, పరిమళ ఎల్వీ సుబ్బయ్య పాల్గొన్నారు.

చైన్‌స్నాచర్ అరెస్ట్

కోట: విద్యానగర్‌లో చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడు జ్యోతిష్‌ను శనివారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్‌ఐ పుల్లారావు తెలిపారు. విద్యానగర్‌కు చెందిన టీచర్ జ్యోతిరాణి మెడలో ఆరున్నర సవర్ల బంగారు చైన్‌ను లాక్కెళ్లిన కేసులో విచారణ జరిపి ఉచ్చూరువారిపాళెంకు చెందిన జ్యోతిష్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

దారి సమస్యకు పరిష్కారం



దారి స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్

వెంకటగిరి: దశాబ్దకాలంగా పరిష్కారానికి నోచుకోని దారి సమస్యను గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ చొరవతో పరిష్కారమైంది. వెంకటగిరికి చెందిన పాలా వెంకటసుబ్బయ్యకు మండలంలోని పెట్లూరు రెవెన్యూ సర్వేనంబర్ 12-2, 12-3లలో 0.46 సెంట్ల సెటిల్‌మెంట్ వ్యవసాయ పొలం ఉంది. పొలానికి గతంలో ఉన్న దారి అటవీ భూమిగా పేర్కొంటూ ఆ శాఖ సిబ్బంది ప్లాంటేషన్ చేశారు. దీంతో బాధితుడు సదరు భూమి అటవీశాఖకు చెందింది కాదని, రెవెన్యూ భూమి అని రికార్డుల చూపుతూ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, అటవీశాఖ అధికారులు స్పందించి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారునికి దారిని చూపించారు. దీంతో వెంకటసుబ్బయ్యకు చెందిన పొలానికే కాకుండా అదే మార్గంలో ఏపీ మోడల్ స్కూల్ వాస్తు ప్రకారం తూర్పువైపు దారి, సమీపంలోని వ్యవసాయ పొలాలకు దారి ఏర్పాటు కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

11మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

వాకాడు: వాకాడు మండలం అంజలాపురం గ్రామ శివారు ఉప్పు కాలువ వద్ద శనివారం పేకాట ఆడుతున్న వారిపై వాకాడు పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో పేకాట ఆడుతున్న 11మందిపై కేసు నమోదు చేశారు. వారి నుంచి రూ.42,940 నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ రఘునాథ్ తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

వెంకటగిరి: పట్టణంలోని 14వవార్డు పరిధిలో సమస్యలు పరిష్కరించాలని కోరతూ ఆ వార్డు కౌన్సిలర్ ఆదిశంకరయ్య శనివారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్యకు వినతిపత్రం అందజేశారు. తమ వార్డు సమస్యలను కౌన్సిల్ అజెండాలో చేర్చి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.



మండలంలోని భట్లకనుపూరు గ్రామంలో వెలసిన శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి తై అమావాస్య సందర్భంగా కోనేరులో తెప్పోత్సవం కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు. - ఓజిలి

అర్చకులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దామోదర్‌రెడ్డి

వాకాడు: వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలో శనివారం సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో దేవాలయాల అర్చకులు, పురోహితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కోట పట్టణానికి చెందిన షిరిడీ సాయి అక్షయసేవా సమితి ఆర్థిక సహకారంతో అందించిన దుప్పట్లను వాకాడు సొసైటీ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ప్రతినిధులు రమణయ్య, అనంతబాబు, సుబ్బయ్య పాల్గొన్నారు.

25న క్రికెట్ పోటీలు

వెంకటగిరి: పట్టణంలోని తారకరామా క్రికెట్ క్రీడా ప్రాంగణంలో నెల్లూరుజిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25న అంతర్ పాఠశాలల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తికలిగిన జట్లు ఈనెల 24వ తేదీలోగా ఎంట్రీలు పంపాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు సెల్ నంబర్ 9959722798ను సంప్రదించాలని కోరారు.

మర్యాదపూర్వక కలయిక

గూడూరు: స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మను స్థానిక ఆమె నివాసంలో ముస్లిం నేతలు శనివారం సత్కరించారు. వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మగ్దూం మోహిద్దీన్, జిల్లా కార్యదర్శి షేక్ కాలేషా, షబ్బీర్, బాబు, జమీర్, హర్షద్, యస్దానీ పాల్గొన్నారు.